ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 04.11.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2026-27 నుండి 2030-31 కాలానికి వికసిత్ భారత్ లో భాగంగా మెరుగైన డేటా నిర్వహణ కోసం VISTAR పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.
2. హైదరాబాద్‌లో జరిగిన సదర్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదర్‌ను రాష్ట్ర పండుగగా ప్రకటించారు. వేడుకల నిర్వహణ కోసం ముఖ్యమంత్రి 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు.
3. పార్లమెంటులో చర్చల్లో పాల్గొనడానికి బదులుగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో రాజకీయ అంశాలను లేవనెత్తుతున్నారని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు.
4. కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును చెల్లించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు.

CABINET

2026-27 నుండి 2030-31 కాలానికి వికసిత్ భారత్ ఇనిషియేటివ్ ఫర్ స్టాటిస్టికల్ ట్రాన్స్ ఫార్మేషన్, అనాలిటిక్స్ రీసెర్చ్ VISTAR పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ సాంఖ్యక వ్యవస్థను డిజిటల్ పరివర్తన ద్వారా ఆధునీకరించడానికి, మెరుగైన డేటా నిర్వహణ కోసం 4 వేల 371 కోట్ల రూపాయల వ్యయంతో ఈ పథకానికి ఆమోదం తెలిపింది. దేశీయ ప్రాసెసింగ్ సౌకర్యాలను ప్రోత్సహించడానికి, సప్లై చైన్ ను బలోపేతం చేయడానికి,

దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఐదేళ్లలో 2 వేల 814 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ మినరల్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించే కేపెక్స్ సపోర్ట్ స్కీమ్‌ను కూడా కేబినెట్ ఆమోదించింది.

అలాగే ప్రత్యేక పోక్సో కోర్టులతో సహా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల పథకాన్ని 2026 ఏప్రిల్ 1 నుండి 2031 మార్చి 31 వరకు ఐదు సంవత్సరాల పాటు పొడిగించడానికి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

NSD

SADAR SAMMELAN

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మైదానంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యాదవ సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను తెలంగాణ ప్రజలందరి ఆత్మగౌరవ ప్రతీకగా అభివర్ణించిన ఆయన, తమ ప్రభుత్వం సదర్‌ను అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించి, వేడుకల నిర్వహణకు 5 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. హైదరాబాద్ అభివృద్ధిలో యాదవ సమాజ చారిత్రక సహకారాన్ని ప్రశంసిస్తూ, యాదవ నాయకులకు రాజకీయ ప్రాతినిధ్యం, కుల గణన నివేదికలు, యాదగిరిగుట్టలో గో సంరక్షణ కార్యక్రమాలు వంటి సంక్షేమ చర్యలను వివరించారు. మూసీ నది పునరుజ్జీవనం, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ వంటి ప్రధాన రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు వారి సహకారాన్ని కోరుతూ, సమాజ హక్కుల పరిరక్షణకు రేవంత్ రెడ్డి హామి ఇచ్చారు.

DESK

KISHAN REDDY

పార్లమెంటరీ చర్చల్లో పాల్గొనడానికి బదులుగా సామాజిక మాధ్యమంలో రాజకీయ అంశాలను లేవనెత్తుతున్నారంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. SIR, EVM లపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రి

అమిత్ షా ఇచ్చిన సూచనను ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగించే సమయాల్లో ప్రతిపక్ష నేత చర్చలను నివారిస్తున్నారని ఆరోపించారు. ట్విట్టర్ పోల్‌లను రాజకీయ నైరాశ్యానికి నిదర్శనంగా అభివర్ణించిన కిషన్ రెడ్డి, రాబోయే శీతాకాల సమావేశాల్లో సానుకూలంగా పాల్గొనాలని ఆయనను కోరారు.

DESK

KARIMNAGAR

కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ఏడాది కూడా పరీక్ష ఫీజులను చెల్లించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందిని వివరిస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా నాయకులు అన్నపునేని తిరుపతి రావు, జరతి నరసయ్య ఐదు రోజుల క్రితం అందజేసిన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి అభ్యసిస్తున్న మొత్తం 10 వేల 959 మంది విద్యార్థులకు రెండు మూడు రోజుల్లో పరీక్ష ఫీజులను కట్టనున్నట్లు హామీ ఇచ్చారు.

పీటీసీ - కరీంనగర్

PONGULETI

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 2 లక్షల 21 వేల 500 గృహ ప్రవేశాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మేడ్చల్-మల్కాజిగిరిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న ఆయన, ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాలుగు ప్రధాన కార్పొరేషన్ల పరిధిలో G+5 ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని ప్రకటిస్తూ, లబ్ధిదారులకు పారదర్శకంగా నిధులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

DESK

OU

ఉద్యోగ క్రమబద్ధీకరణ, పాత పెన్షన్ విధానం అమలు, మెరుగైన ఆరోగ్య ప్రయోజనాల డిమాండ్లతో ఈరోజు నిరసన తెలుపుతున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నాన్-టీచింగ్ సిబ్బందిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు కలిశారు. వారు చేస్తున్న సమ్మెకు ఆయన పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో విశ్వవిద్యాలయ యంత్రాంగం విఫలమవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఉద్యోగుల సస్పెన్షన్లు, బెదిరింపు ధోరణులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారానికి లేదా తీవ్ర ఆందోళనలను ఎదుర్కొనేందుకు అధికారులు వెంటనే చర్చలు ప్రారంభించాలని కోరారు.

DESK

KTR

శేరిలింగంపల్లి నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న నూతన సభ్యులకుబీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు, స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ ప్రభుత్వం పైన నెరవేరని హామీలు, వివాదాస్పద భూముల అమ్మకపు విధానాలపైన తీవ్ర విమర్శలు చేశారు. హైడ్రా విధానంపై విమర్శలు చేస్తూ హిల్ట్ విధానంపై పెట్టుబడిదారులను హెచ్చరించారు. కేసీఆర్ ఏడాదిలోపు ముఖ్యమంత్రిగా తిరిగి వస్తారని స్పష్టం చేశారు.

DESK

HARISHRAO

మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులను బీఆర్ఎస్ నేత హరీశ్ రావు పరామర్శించారు. విద్యుత్, నీరు, సరైన క్యాంపస్ భవనాలు వంటి ప్రాథమిక సౌకర్యాలను రెండేళ్లకు పైగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులను రెండు నెలల్లోగా మెరుగైన సౌకర్యాలున్న ప్రాంతానికి

మారుస్తామని అధికారులు తక్షణం రాతపూర్వక హామీలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

DESK

Centre of Excellence

భారత వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న స్వయంప్రతిపత్తి సంస్థ అయిన హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్‌మెంట్, భారతదేశ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ద్వారా వ్యవసాయ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్-స్కిల్స్ గా గుర్తింపు పొందింది.

DESK

MULUGU

ములుగు జిల్లాలో ఈరోజు పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. అభ్యర్థులతో సంభాషించారు. ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ప్రయత్నిస్తున్న గ్రామీణ యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

DESK

MEDAK

ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రకటించారు. సర్దానా చెక్ డ్యామ్‌ను అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం 42 కోట్ల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 33 గ్రామాల్లోని ప్రజలకు రోజుకు 55 లీటర్ల చొప్పున తాగునీరు అందేలా ప్రధాన చెక్ డ్యామ్‌ల వద్ద గ్రిడ్ వ్యవస్థలు, పైప్‌లైన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పీటీసీ – మెదక్

JANAGAON

జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం సిరిపురం గ్రామంలోని బయో రీసోర్స్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన ప్రాముఖ్యతను తెలిపారు. జీవామృతం, అగ్నిఅస్త్రం వంటి పర్యావరణహిత ఉత్పత్తుల తయారీ, వినియోగంపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో సుస్థిర వ్యవసాయ పద్ధతులను విస్తరించాలని అధికారులను ఆదేశించారు.

పీటీసీ – జనగామ

WARANGAL

వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు ఆమోదం లభించిన నేపథ్యంలో, కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డి. తార ఈరోజు ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాంకేతిక సమీక్ష నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న ప్రాజెక్టు సమగ్ర సాంకేతిక వివరాలను వివరించారు, స్థానిక ఆదాయ ఉత్పత్తిని పెంచేందుకు సంబంధించిన వ్యూహాలను వెల్లడించారు.

పీటీసీ – వరంగల్

NALGONDA

రెండు రోజుల తనిఖీల అనంతరం సురక్షిత తాగునీరు, పారిశుధ్యం, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ అందించినందుకు నల్గొండ జిల్లా అధికారులను జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక మోనిటర్ డాక్టర్ అనిమేష్ భట్టాచార్య ప్రశంసించారు. కలెక్టరేట్‌లో ఫ్లోరోసిస్ ప్రభావిత ప్రాంతాలపై సమీక్ష నిర్వహించిన ఆయన, అన్ని ప్రాంతాలకు నిరంతర నీటి సరఫరా అందించాలని, ఎల్‌నినో కారణంగా నీటి వృధా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పీటీసీ - నల్గొండ

SIDDIPET

గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత తాగునీటిని అందించడానికి సిద్దిపేట జిల్లా మాంగోల్‌లోని మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ పరిశీలించారు. ఫిల్టర్ హౌస్, ల్యాబ్, 75 మిలియన్ లీటర్ల రిజర్వాయర్‌లను తనిఖీ చేసిన ఆయన, నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, నీటి సరఫరాలో అంతరాయాలు కలగకుండా చూడాలని, సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పీటీసీ – సిద్దిపేట

CRICKET

ఐదు వన్డే మ్యాచ్ ల క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈరోజు ఆక్లాండ్ లో జరిగిన మొదటి మ్యాచ్ లో న్యూజిలాండ్ పై భారత్ ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ ను భారత్ 185 పరుగులకే ఆలౌట్ చేసింది. వర్షం కారణంగా డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్‌కు 32 ఓవర్లలో 143 పరుగుల సవరించిన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఛేదనలో విరాట్ కోహ్లీ 74 పరుగులు చేయగా, శుభ్‌మన్ గిల్ 37 పరుగులు సాధించడంతో భారత్ 22.4 ఓవర్లలోనే 5 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించింది.

NSD

ALL INDIA RADIO : HYDERABAD
REGIONAL NEWS BULLETIN 4th NOV, 2026

MSV:HR **(Released at 15.45)** **PAGE NO: 01**

KARIMNAGAR: Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar has decided to pay the Class 10 board exam fees for all government school students within the Karimnagar Parliamentary Constituency this year as well. The decision follows a representation submitted five days ago by the Telangana Prantha Government Teachers' Association (TAPAS) Karimnagar district leaders, Annapuneni Tirupati Rao and Jarati Narsayya, who highlighted the financial hardships faced by poor students. Responding positively, the Minister pledged to

cover the examination fees for all 10,959 tenth-standard students studying in government schools across the constituency within two to three days. PTC/KMN9

MULUGU: During a visit to Mulugu district on November 4, 2026, State Minister Dhanasari Anasuya Seethakka inspected training classes provided for unemployed youth preparing for police constable and SI jobs. She interacted with candidates, dined alongside them in the lunch line, and assured government support to help rural youth clear preliminary exams and secure government employment. DESK 5

OU: Visiting protesting Osmania University non-teaching staff on November 4, 2026, BJP State President N. Ramchander Rao expressed full solidarity with their strike for job regularization, implementation of the Old Pension Scheme, and enhanced healthcare benefits. Criticizing the university administration's failure to resolve these long-standing issues, he demanded an immediate end to employee suspensions and threat tactics, urging authorities to initiate talks promptly to resolve the demands or face intensified agitation. Desk 7

KTR: Welcoming new members from Serilingampally into the BRS, Working President KTR strongly criticized Chief Minister Revanth Reddy and the Congress government for unfulfilled promises and controversial land sale policies. He slammed the HYDRA initiative and warned investors against the HILT policy, asserting that KCR would return as Chief Minister within a year. Desk 5

HARISH RAO: Visiting protesting students from the Maheshwaram Government Medical College, BRS leader Harish Rao slammed the Congress government for neglecting basic facilities like electricity, water, and proper campus buildings for over two years. He demanded immediate written assurances from officials to relocate students to a well-equipped facility within two months. Desk 5

CRICKET: Anishul Kamboj's economical spell of 2/22 and Arshdeep Singh's four-wicket haul helped Team India bowl out New Zealand for 185 in Auckland.

Set a revised Duckworth-Lewis target of 143 runs in 32 overs due to rain, India comfortably sealed a 5-wicket victory in 22.4 overs. Virat Kohli led the run-chase with a fast-paced 74 off 51 balls, while Shubman Gill contributed 37, making Anshul Kamboj the Player of the Match. Desk 6

SADAR SAMMELAN: Attending the Sadar Sammelan organized by the Srikrishna Sadar Sammelan Celebration Committee at NTR Grounds in Hyderabad on November 4, 2026, Chief Minister Revanth Reddy extended warm greetings to the Yadav community. Describing the festival as a symbol of self-respect for all of Telangana, he highlighted that his government officially declared Sadar a state festival and sanctioned ₹5 crore for its celebration. He noted historical contributions of the community to Hyderabad's growth and emphasized key welfare measures, including political representation for Yadav leaders, caste census initiatives, and cow protection programs at Yadagirigutta. Revanth Reddy assured protection of the community's rights while seeking their cooperation for major state development projects like Musi riverfront rejuvenation, metro expansion, and Future City. Desk 12

MEDAK: Medak District Collector Pratima Singh announced a proactive action plan to tackle potential drinking water shortages driven by El Niño. Inspected alongside officials at Sardana check dam, the ₹42 crore state-funded initiative will set up grid systems and pipelines across key check dams to guarantee 55 liters of daily drinking water per person for 33 villages. PTC/MDK 5

JANGAON: Jangaon District Collector Sandeep Kumar Jha inspected the Bio Resource Center (BRC) in Siripuram village, Lingala Ghanpur mandal, emphasizing the importance of promoting natural farming. He directed officials to raise awareness among farmers about producing and using eco-friendly inputs like Jeevamrutham and Agniastram to expand sustainable agricultural practices at the field level. PTC/JGN 6